వసుమతి

# ఒకరికొకరు అంతే దగ్గర

రైలు స్పీడ్ అందుకుంది.

కిటికీ పక్కన సీట్లో వెనక్కివాలి కూర్చుని 'హమ్మయ్య' అంటూ అలసటగా నిట్టూర్చింది వాసవి

శ్రీహరి లగేజీని సీటుకింద బెర్త్‌పైనా సర్దుతున్నాడు. అతన్ని చూస్తూ కూర్చుంది వాసవి.

"ఆ ఎయిర్‌బ్యాగ్‌ని ఇలా ఇవ్వు. పై బెర్త్ మీద పెడతాను" అన్నాడు శ్రీహరి.

"నాకు ఓపిక లేదు. కిందే ఉండనివ్వండి" వాసవి కదిలే ప్రయత్నం చెయ్యకుండానే సమాధానమిచ్చింది

శ్రీహరి తనే వంగి ఎయిర్‌బ్యాగ్‌ని అందుకుని బెర్త్‌పైన పెట్టి వాసవి పక్కనే కూర్చున్నాడు

ఆ కంపార్ట్‌మెంట్‌లో వాళ్లిద్దరు కాక ఓ ముసలాయన కూడా కూర్చుని ఉన్నాడు మిగతా బెర్తులు ఖాళీగా వున్నాయి. బహుశ వచ్చే స్టేషన్ రిజర్వేషన్‌లో నిండవచ్చు

వాసవి మాట్లాడకుండా కిటికీలోంచి బయటికి చూస్తూ కూర్చుంది.

"మనం ఒంటరిగా ఇలా రైల్లో ట్రావెల్ చేయడం ఇదే మొదటిసారి కదూ?" అడిగాడు శ్రీహరి వాసవిని.

"ఊ" అంది వాసవి కనీసం తల కూడా తిప్పకుండా.

"హనీమూన్ ట్రిప్‌లా ఉంది నాకు" సన్నగా నవ్వుతూ అన్నాడు.

అతని మాటలకి వాసవి నవ్వలేదు. తలతిప్పి భర్త మొహంలోకి అదోలా చూసి ఊరుకుంది.

"మన పెళ్ళయి మూడేళ్లు కావస్తోంది హనిమూన్‌కి ఎవరు వెళతారో తెలుసా?" వాసవి వెటకారంగా అంది మళ్ళీ.

శ్రీహరి మొహంలో నవ్వు మాయమైంది

"కొత్తగా పెళ్ళయిన వాళ్ళు మనసులు కలవడానికి, కలిసిన మనసులు పెనవేసుకోడానికి పైవిసికోసం దూరంగా ఎక్కడికైనా అందమైన ప్రదేశాలకి వెళతారు" అంటున భార్యతో.

"అప్పుడు మనం వెళ్ళలేదనేగా నీ బాధ" అన్నాడు

"అప్పటి సంగతి వదిలేయండి. ఇప్పుడు ఈ ప్రయాణం నాకెంత మాత్రం ఇష్టంగ లేదు"

"కానీ ఈ ప్రయాణం కేవలం నీ కోరిక పైనే కదూ?"

"అవును. ఈ మాత్రం దానికెంత రాద్ధాంతం చేసేరో పాపం మర్చిపోయినట్టున్నారు. అయినా పొరపాటు నాదే. బుద్ధి గడ్డి తిని మిమ్మల్ని అడిగాను"

బెంగుళూరులో వాసవి వాళ్ళ పిన్నమ్మ కూతురి పెళ్ళి జరగబోతోంది అందుకోసమనే కాకపోయినా, బెంగుళూరు అట్నుంచి మైసూరు చూడొచ్చు కదా అని వెళదాం అంది. పెళ్ళయిన తర్వాత మొట్టమొదటి సారి బయటికి ఎక్కడికైనా పోదామనుకోడం పెళ్ళికి తప్పనిసరిగా వెళ్ళాలనుకోడంలో తప్పేం ఉందో అర్థం కాలేదు వాసవికి.

అందుకు శ్రీహరి ఎంత గొడవ చేసేడో తలుచుకుంటే ఒళ్లు మండిపోతోంది వాసవికి. సరదాగా జరగాల్సిన జర్నీ ఇలా తయారయినందుకు, అసలెందుకు బయల్దేరామా అనుకుంటోంది.

"ఎందుకంత కోపం?" వాసవికి దగ్గరగా జరిగి నడుం చుట్టూ చేయివేస్తూ అడిగేడు శ్రీహరి అనునయంగా.

అతని చేతిని విసిరికొట్టింది వాసవి.

"ఇటువంటి వెకిలిచేష్టలంటే నాకు పరమ అసహ్యం" అంది

ఎదురు బెర్త్‌పైన ముసలాయన పేపరు చదువుకొంటున్నాడు. అందుకే శ్రీహరి వాసవిని ప్రసన్నం చేసుకోవాలని అలా ప్రవర్తించేడు కానీ వాసవి అలా పెడసరంగా బిహేవ్ చెయ్యడం అతనికి చాలా బాధని కలిగించింది.

"తప్పేం ఉంది మనం భార్యాభర్తలం గామా?" అన్నాడు.

"అయితే మాత్రం ఇలా బజార్నపడాలా?" తీక్షణంగా అంది వాసవి.

ఒక్కొక్కళ్ళకి బయటెలా ప్రవర్తించాలో ఇంట్లో ఎలా ప్రవర్తించాలో తెలీదు. అలాంటి ఆడవాళ్ళని భరించడం నిజానికి చాలా కష్టం. భర్త అదుపులో పెట్టడానికి ప్రయత్నిస్తే వాళ్ళేం అఘాయిత్యం చేస్తారో తెలీని అసంబద్ధపు రోజులివి.

వాసవి ఒళ్లు తనకి తగలకుండా కూర్చుని జాగ్రత్తపడ్డాడు శ్రీహరి.

ఆమె తిరిగి కిటికీలోంచి బయటికి చూస్తూ కూర్చుంది. శ్రీహరికి ఒళ్లు మండిపోతోంది. కానీ ఏం చెయ్యాలో తోచలేదు మవునంగా తనూ బయటికి చూస్తూ కూర్చున్నాడు చాలా సేపు రీజన్ లేకుండా పేచీపడే ఆడదాన్ని

ఆ నిర్లక్ష్యాన్ని నిజానికతను భరించలేక పోతున్నాడు తనంటే గౌరవం లేదు సరిగదా భయంకూడా బొత్తిగా పోయింది గత కొన్ని రోజులుగా ఆమె తనని నిర్లక్ష్యం చెయ్యడం గమనిస్తూనే ఉన్నాడతను సర్దుకు పోతున్నా మరీ మితిమీరుతోంది వ్యవహారం అనుకున్నాడు




కొరడా పెట్టి కొట్టాలి, లేకపోతే దాని సంసారం నికి అదే నిప్పు పెట్టుకున్నదవుతుంది. ప్రస్తుతం తనకి లీవు లేనిమాట నిజం. చెప్పినా నమ్మదు. మొండి పట్టుదల తప్పితే మరో ఆలోచన ఉండదామెకి. చివరికి ఎంత చెప్ప చెప్పినా వినకపోవడంతో అతనికి బయలు దేరక తప్పలేదు.

శ్రీహరికి మాటా పలుకూ లేకుండా కూర్చోడం బోరుగా ఉంది. వానవికి వలికరించి ప్రయోజనం లేదు. అతనికి ఒళ్లు మంటగానే ఉంది.

సాయంకాలపు నీరెండ వచ్చుని కొలాల

మీద పడి మెరుస్తోంది. అస్తమిస్తున్న సూర్య భగవానుడి కిరణాలు చెట్ల కొమ్మల సందుల గుండా ఏటవాలుగా నీటిమీద పడి తళుక్కు మంటున్నాయి. ఆకాశం ఎరుపురంగులో చూడముచ్చటగా వుంది. పరుగెడుతున్న రైల్లోంచి మనోహరంగా కనబడుతోంది ఆ దృశ్యం.

"అటు చూడు, ఎంత బాగుందో" శ్రీహరి అన్నాడు మరీ బోరుకొట్టి ఏం మాట్లాడాలో తోచక.

"నాకు మాత్రం భయంకరంగా ఉంది"

వాసవి మాటలకి శ్రీహరి చిన్నబుచ్చుకున్నాడు. అది గమనించకుండా ఎటో చూస్తోంది వాసవి. కనీసం అతని మొహంలోకి చూస్తేనయినా ఆ క్షణంలో తన తప్పేమిటో ఆమెకి తెలిసేది. అతను సాధ్యమయినంతవరకూ శాంతంగా వుండటానికి ప్రయత్నిస్తున్నాడు.

"నువ్వెప్పుడూ మైసూరు చూడలేదు కదా అడిగాడు.

"చూస్తే ఈ గొడవంతా ఎందుకు?"

"ప్రశ్నకి ప్రశ్న తప్పితే సమాధానం రాదా నీకు?" చిరాకుగా అన్నాడు శ్రీహరి.

"కాదు. మీ ప్రశ్నకి జవాబు అందులోనే వుండగా తిరిగి అడుగుతారెందుకు నాకు చిరాకు తెప్పించడానికి కాకపోతే?"

"నాతో మాట్లాడటం నీకంత చిరాకుగా ఉంటే మాట్లాడను" అన్నాడు శ్రీహరి.

"అని ఎన్నారిప్పుడు?"

"నీ మాటలో అర్థం అదేగా"

"ఏదోవిధంగా నా నోటితో ఆ మాట అనిపించాలని మీ ఉద్దేశం"

శ్రీహరి మాట్లాడకుండా కూర్చున్నాడు వాదన పెంచడం ఇష్టంలేక. ఆ తర్వాత ముసలాయననడిగి పేపరు తీసుకుని తిరగేయ సాగేడు.

వాసవి వంగి సీటుకిందనుంచి ప్లాస్టిక్ బుట్టని బయటికి లాగింది. అందులోనుంచి ఓ కమలా పండు తీసి బుట్టని మళ్ళీ సీటుకిందికి తోసింది.

అలికిడికి తలతిప్పి చూసేడు శ్రీహరి.

కమలాపండు ఒలిచి తనొక్కతే తింటూ కూర్చుంది వాసవి తింటూనే.

"నాకు దాహంగా ఉంది" అంది.

శ్రీహరి ఓసారి కిటికీలోంచి బయటికి చూసేడు. చూసి "ఇంకో అరగంటలో స్టేషను వస్తుంది" అన్నాడు.

వాసవి విని ఊరుకుంది.

శ్రీహరి తలతిప్పి భార్యకేసి చూసేడు

వాసవి అప్పటికి కమలాపండు తినడం పూర్తిచేసి నేప్‌కిన్‌తో చేతులు తుడుచుకుంటోంది.

భార్య తనతో కబుర్లలోకిదిగుతుందేమోనని ఆశగా ఎదురుచూసేడు శ్రీహరి

కానీ వాసవి అటువంటి ప్రయత్నం ఏమీ చెయ్యకపోగా పక్కన భర్త ఉన్నాడనే వాస్తవాన్ని కూడా విస్మరించి హాండ్‌బ్యాగ్‌లో తనతోపాటు తెచ్చుకున్న నవలని బయటికితీసి చదవడం మొదలుపెట్టింది.

ఆ నిర్లక్ష్యాన్ని నిజానికి తను భరించలేక పోతున్నాడు. తనంటే గౌరవంలేదు సరిగదా భయంకూడా బొత్తిగా పోయింది. గత కొన్ని రోజులుగా ఆమె తనని నిర్లక్ష్యం చెయ్యడం గమనిస్తూనే ఉన్నాడతను సర్దుకుపోతున్నా మరీ మితిమీరుతోంది వ్యవహారం అనుకున్నాడు

జర్నీ అంతా ఈ విధంగానే అయితే ఎలా భరించాలోనన్న దిగులు పట్టుకుంది. తన మూడ్‌ని పాడుచేసి ఉత్సాహం నీరుకారిపోయేలా చేస్తున్న ఆమెని చూస్తుంటే చిరాకుగా ఉందతనికి.

"ఏంపుస్తకం అది?" కావాలనే అడిగాడు

వాసవి పుస్తకం చదవడంలో పూర్తిగా లీనమై ఆ ప్రశ్నని వినిపించుకోలేదు.

అది తన సహనాన్ని పరీక్షిస్తున్నట్లనిపించింది శ్రీహరికి.

తిరిగి అదే ప్రశ్నని వేసాడు స్వరం పెంచి.

"ఏమిటా అరుపు, పక్కనే ఉన్నాగా" వాసవి ఉలిక్కిపడి పక్కకిచూసి అంది.

"ఉన్నారు కానీ మనసే ఇక్కడ లేదు పాపం" అన్నాడు శ్రీహరి వెటకారంగా.

ఇప్పుడు మనసు సంగతి ఎందుకులెండి దాన్ని గురించైతే ఇప్పుడు చాలా చాలా మాట్లాడవల్సి వస్తుంది. ఇంతకీ ఏవిటి?"



## దండగ

'నవీన విద్యా విధానం' అన్న సదస్సులో విద్యామంత్రి ప్రసంగిస్తున్నారు

"మన విద్యార్థులు ఇంకా అశోకుడి గురించీ, అలెగ్జాండర్ గురించీ చదవడం శుద్ధ దండగ...."

"అవును...మీ నాయన పేరు నువ్వు తెలుసుకోవడం కూడా తప్పే" అన్నాడు ఓ యువకుడు.

—ఇ. డి. దేవప్రసాద్ (ధర్మవరం)

వాపసు —మల్లి!





**లేటు ?**

హరి, గిరి ఆవేళ క్లాసుకి లేటుగా వచ్చారు.

"ఏరా ఇంత లేటయింది ?" అడిగారు మాస్టారు.

"నా జేబులోంచి పావలా పడిపోయింది. వెతుక్కుంటూ వచ్చానండి" అన్నాడు హరి.

"మరి నీకెందుకు లేటయింది ?" అడిగారు మాస్టారు గిరిని.

"ఆ పావలా మీద కాలువేసి నుంచున్నానండి" చెప్పాడు గిరి.

—ఎ. యోగానందాచారి (కూనవరం)

అంది. చదువుతూ మధ్యలో ఆపవల్సినచి నందుకు ఆమెకి తగని చిరాకుగా ఉంది.

"నేను పలకరిస్తేనే చిరచిరలాడుతున్నావు. ఏమైంది నీ మనసుకిప్పుడు ?" అసహనంగా అడిగేడు శ్రీహరి.

"నన్నసలు పలకరించకండి నా మనసు బాగాలేదు"

"అదే. ఎందుకు బాగోలేదనే అడుగుతున్నాను" శ్రీహరి కూడా వాదనలోకి దిగేడు

"మీరే" అంది వాసవి.

"నేను ?"

"అవును మీరే ఇంక మాట్లాడకండి" అనేసి మళ్ళీ పుస్తకంలో తల దూర్చింది వాసవి.

ఆ పుస్తకాన్ని విసురుగా లాగేసి సీటుకింద బుట్టలో కుక్కేడు శ్రీహరి.

వాసవి కళ్ళు మండిపోయేంత కోపంతో చూసింది.

"నిన్ను చూస్తే నాకు ఒళ్ళు మండిపోతోంది, చెప్పు ఏంచేశాను నేను ?"

"ముందా పుస్తకం ఇటివ్వండి" అంది వాసవి

ఆమె మొండితనం చూస్తే లాగి చెంప పగలగొట్టాలనిపిస్తోంది శ్రీహరికి

"ఇవ్వను ముందు నాకు సమాధానం చెప్పు. నీతో రైల్లో రేపటివరకూ ఇదేవిధంగా ప్రయాణం చెయ్యాలంటే నాకు పిచ్చెక్కేట్టు ఉంది" అన్నాడు.

వాసవి మాట్లాడలేదు. కిటికీలోంచి బయటికి చూస్తూ కూర్చుంది.

"ఛీ ఛీ ఒక సరదాలేదు సంతోషమూలేదు. అసలు బయలుదేరకుండా ఉండాల్సింది" విసుక్కున్నాడు శ్రీహరి.

"అవన్నీ మిమ్మల్ని కట్టుకున్ననాడే చచ్చిపోయాయి" విసురుగా అంది వాసవి.

"ఏం నీకేం తక్కువ చేశాను ?"

"అవును నాకేమీ తక్కువకాలేదు నేనెంత సంతోషంగా ఉన్నానో నాకే తెలుసు. ఒక సరదా షికారులేదు. ఓ ముద్దూముచ్చటాలేదు. కనీసం సినిమాకి వెళ్ళడానికూడా ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలి. ఆటోలో వెళ్ళడంకూడా ఆఖరికి లగ్జరీ మనకి .. "

"నీతోటి వాళ్ళందరికంటే మంచి స్థితిలోనే ఉన్నానని మాత్రం గుర్తుపెట్టుకో" అన్నాడు శ్రీహరి వాసవి ధోరణి అలా సాగిపోతూ ఉండటంచూసి.

"అవునవును కూలివాళ్ళతోనూ అడుక్కుతినే వాళ్ళతోనూ పోల్చుకుని నేను సుఖంగా ఉన్నానని సరిపెట్టుకుంటే సరిపోయిందా! మన పెళ్ళయి ఇన్నేళ్ళయిందీ ఒక్క మంచి చీర కొనిపెట్టారా ? ఒక్కనగ ఏదైనా చేయించారా ? ఉన్న ఊరొదిలి ఇరుకుకొంప దాటి ఒక్కరోజైనా ఎక్కడికైనా తీసుకువెళ్ళిన పాపాన పోయారా ? ఏమిటి మీరు నన్ను 'సుఖ' పెట్టింది ?" వస్త్రీ పలికింది.

వాసవి కళ్ళనిండా నీళ్ళు చోటుచేసుకుంటున్నాయి

రైలు ఏదో స్టేషన్‌లో ఆగిన విషయం ఆ ఇద్దరిలో ఏ ఒక్కరూ పట్టించుకోలేదు.

"సుఖంగాఉండడం అంటే పైన నువ్వను కున్నవన్నీ కావాలన్నమాట, అడదానివనిపించుకున్నావు" అన్నాడు శ్రీహరి.

"అవును నేను ఆడదాన్నే మరి కాదా ?" రెట్టించింది వాసవి ముక్కు ఎగపీలుస్తూ.

"నేనేమీ తాగితగలెయ్యడంలేదు. రేసులూ పేకాటలూ ఆడటంలేదు. నీ గొంతెమ్మ కోరికలన్నీ తీర్చడానికి ఏ లక్షాధికారినో చేసుకుని ఉండాల్సింది" శ్రీహరికూడా గొంతుపెంచి అన్నాడు.

రైలు కదిలింది మళ్ళీ. కంపార్ట్‌మెంట్ మనుషులతో నిండిపోయింది. అంతా ఎవరి సీట్లలో వాళ్ళు సర్దుకుని కూర్చున్నారు.

"మీ ఇంతోటి సంపాదనకి తాగుడు పేకాటలొక్కటే తక్కువయ్యాయి ఇంత బాతకాని వాళని తెలిసి చేసుకున్నాను. అన్నివేలు కట్నంపోసి దిక్కుమాలిన సంబంధం తెచ్చి నాకు కట్టిన మావాళ్ళని అనాలి" కర్చీఫ్‌తో ముక్కు గట్టిగా తుడుచుకొంటూ అంది వాసవి.

"ఇంతకాలం నేనూ ఆలోచించలేదు గానీ నాకూ ఇప్పుడనిపిస్తోంది నిన్ను చేసుకుని నేనూ చాలా పొరపాటే చేశానని"

విన్నారుకాదు - మృత్యుంజయ్



ఆ మాటలకి రోషంగా తలెత్తి శ్రీహరికేసి చూసింది వాసవి. అతని మొహం అప్రసన్నంగా ఉంది. చేసిన పనికి ఇప్పుడు తెగ్గా పశ్చాత్తాప పడుతున్నట్టుగానూ ఉంది.

"అంత బాధ పడుతూ మనం కలిసి బతకటం ఎందుకు, విడిపోదాం" అంది వాసవి.

చివ్వున తలతిప్పి చూసేడు శ్రీహరి ఆ మాటలు ఆమె పెదవుల పైనించి వచ్చిన వాటిలా తోచలేదతనికి. అవి ఆమె గుండె లోతులనుంచే వచ్చాయని ఆమె మనస్ఫూర్తిగానే ఆ మాట అన్నదని గ్రహించడానికి కతనికి ఎంతో సేపు పట్టలేదు

"నిజమే మొదటినుంచీ గమనిస్తూనే ఉన్నాను. నాపట్ల నీకున్న విముఖత, విరక్త్యం తెలుసుకోలేనంత వెర్రివాడిని కాను కేవలం మీ వాళ్ళని కాదనలేకే నన్ను పెళ్ళిచేసుకున్నావని అసలు నీ మనసులో నాకుగాక మరెవరికో స్థానం ముందే ఉన్నదనీ దాని పర్యవసానమే"

శ్రీహరి మాటలు పూర్తికానేలేదు.

"యు .. షటప్" అంటూ అరిచింది వాసవి అది కంపార్టుమెంటన్న విషయం ఆమెకా క్షణాన గుర్తులేదు.

శ్రీహరి ఆమె అరుపుకి రెచ్చిపోయేడు. అతని అహం దెబ్బతింది.

"ఏమన్నావ్" అంటూ చేయెత్తాడు.

వాసవి కళ్ళెర్రబడ్డాయి, మొహంలోకి రక్తం పొంగుకొచ్చింది రోషంగా తలెగరేస్తూ అడిగింది.

"ఏం కొడతారా"?

"కొట్టను చంపేస్తాను మరొక్కమాట అన్నావంటే" శ్రీహరి ఆవేశంగా అన్నాడు.

"అంటాను లక్ష అంటాను ఇదివరకులా మీరేం చేసినా పడిఉంటానని అనుకోవద్దు కొట్టడం గొప్పకాదు ఆడదాని మీద చెయ్యి చేసుకునే మనిషి పశువు కంటే హీనం అలాంటి వాళ్ళంటే పరమ అసహ్యం. రోత నాకు...." ఆమె ఇంకా ఏదో అనబోతోం అంతే

"నోర్మూయ్" శ్రీహరి చెయ్యి గాలిలోలేచి విసురుగా వచ్చి వాసవి చెంపని తాకింది.

"ట్రెయినెక్కినప్పటినుంచీ చూస్తున్నాను నా సహనాన్ని పరీక్షిస్తున్నావు నిన్ను ఏం చేసినా పాపం లేదు".

ఆ దెబ్బకు బిత్తరపోయింది వాసవి అప్రయత్నంగా ఆమె చెయ్యి చెంపమీదికి వెళ్ళి ఆగింది. కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి. సిగ్గుతోనూ, అవమానంతోనూ ఆమె హృదయం భగ్గుమంది. నీళ్లనిండిన కళ్ళతో కంపార్ట్‌మెంట్‌లో వాళ్ళకేసి చూసింది. అందరూ ఇటే చూస్తున్నారు. తన పరిస్థితికి తనే జాలిపడింది వాసవి. ఇటువంటి సంస్కార హీనుడితోనా తనింతకాలం కాపురం చేసింది అనిపించింది. అసహ్యాన్నంతటినీ కళ్ళలో నింపుకుని తల ఎత్తి. శ్రీహరి మొహంలోకి చూసి అక్కడినుంచి లేచి కంపార్ట్‌మెంట్ దాటి ఇవతలికొచ్చింది చేతిలో హాండ్ బ్యాగ్‌తో సహా.

అప్పుడు రాత్రి ఎనిమిది గంటలైంది. రైలు ఏదో స్టేషన్లో ఆగింది.

కిటికీలోంచి బయటికి చూస్తూ ఆలోచిస్తున్నాడు శ్రీహరి. అతనిబుర్ర వేడెక్కిపోతోంది. జరిగినదంతా వింతగా అనిపించసాగిందతనికి. ఎందుకిలా జరిగింది అన్న ప్రశ్న తలెత్తింది మనసులో.

తన సహనాన్ని రెచ్చగొడుతుంది వాసవి మాటలతో. అహం దెబ్బతినేలా మాట్లాడుతుంది. కానీ తను చేసిన పనేమిటి? వాసవికి నోటి తొందరని తెలుసు. తన నిగ్రహం ఏమైంది?

ఉలిక్కిపడి చూసేడు శ్రీహరి. మళ్ళీ మళ్ళీ కళ్ళు నలుముకుని మరీ చూసేడు

రైలుదిగి ప్లాట్‌ఫారంపైన నడుస్తూ వెళుతోంది వాసవి ఎక్కడికి?

అతని మెదడు చురుగ్గా ఆలోచించింది. అసలే మొండి మనిషి వాసవి అపైన పట్టుదల ఎక్కువ. బోలెడంత కోపం ఆవేశంలో ఏం చేస్తుందో ఆమెకే తెలీదు.

ఆ ఆలోచన రావడంతోనే వెంటనే లేచి నించున్నాడు శ్రీహరి. ఒక్క ఉదుటున రైలు



## విడాకులు

మూడు సంవత్సరాల క్రితం భర్త తనను గొరిల్లా అన్నాడనీ, విడాకులు కావాలనీ మణి కోర్టుకెళ్ళింది


"మీ భర్త మూడేళ్ళ క్రితం గొరిల్లా అంటే ఇప్పుడు విడాకులు కావాలనడంలో అర్థం వుందా?" అడిగాడు లాయర్ కోర్టులో.

"అదెలా వుంటుందో ఈమధ్యనే జూలో చూశాను" చెప్పింది మణి.

-డి సత్యనారాయణ (నల్గొండ)

టపాకాయలు

-బ్నిం + శేషు



దిగాడు జనాన్ని తప్పించుకొంటూ ప్లాట్‌ఫాం మీద నడవసాగేడు.

వాసవి ఎగ్జిట్ గుండా బయటికి వెళుతోంది అప్పుడే. అతనిలో కంగారు మొదలైంది.

చీకట్లో ఇంత రాత్రివేళ ఎక్కడికి వెళుతోంది? కొంపతీసి వెన్క్కి తిరిగి హైదరాబాదు వెళ్ళదుగదా అనుకున్నాడు మనసులో. స్టేషను కొత్త ఊరుకొత్త పైగా చీకటి ఏమైపోదామని వెళుతుంది? తనపైన కోపంకొద్దీ అంతపని చేసినా చేస్తుంది.

గబగబా నడుస్తున్నాడు శ్రీహరి. ఆమె చెయ్యి జారిపోతుందేమో అన్న కంగారు అందుకోలేనేమో అన్న దిగులుతో. భయంతో; ఆదుర్దాతో పరుగులు పెడుతూ గేటు దగ్గరికి వచ్చాడు శ్రీహరి. గదిలో జనాన్ని తోసుకుని ముందుకి చొచ్చుకుపోతూ ఉండగా కనబడింది వాసవి. తనకెదురుగా వస్తూంది. ఆమెని చూసి అక్కడే ఆగేడు శ్రీహరి.

"ఎక్కడికెళావ్?" అన్నాడు వగరుస్తూ.

వాసవి ఇంచుమించుగా అదే స్థితిలో చూసింది శ్రీహరి మొహంలోకి.

"మీరు.... మీరు ... బయటికి ఎక్కడికి వెళుతున్నారు? ఎక్కడికి?" అడిగింది. ఆమె మొహం చెమటతో తడిసిపోయింది.

"నేను... నీ కోసం వస్తున్నాను" అన్నాడు శ్రీహరి.

"నేనూ మీ కోసమే చూస్తున్నాను".

శ్రీహరికి అంతా అయోమయంగా ఉంది.

"నేను టాయిలెట్‌లోకి వెళ్ళి వస్తుండగా ట్రెయిన్ స్టేషనొ ఆగింది. తలుపు దగ్గర్నుంచి బయటికి చూస్తే మీరు ప్లాట్‌ఫాంమీద అటు వెళ్ళడం కనిపించింది. మీకు నిజంగా నాపైన కోపమొచ్చి నన్ను వదిలేసి వెళ్ళిపోతున్నారను కొని భయపడ్డాను. ట్రెయిన్‌దిగి వెళ్ళి మీరను కుని మీద చెయ్యివేసాను. కానీ మీరు కాదు అతనెవరో మీలాగే ఉన్నాడు వెనకనుంచి. కంగారుపడి తిరిగి వస్తుంటే మీరు కనిపించారు".

ఆమె గొంతులో ఇంతకు ముందున్న కోపం ఆవేశం మచ్చుకైనా లేవు. వాటి స్థానంలో కంగారు, భయం, ఆదుర్దా చోటు చేసుకున్నాయి. జరిగింది అసలు గుర్తులేనట్టుగా మాట్లాడుతోంది.

"నేనూ సరిగ్గా ఇలాగే ఊహించాను. నామీద కోపంకొద్దీ యింత రాత్రివేళ రైలుదిగి వెళ్ళిపోతున్నావనుకుని భయపడాను. ఏదో ఆలోచిస్తూ కిటికీలోంచి బయటికి చూసిన నాకు నువ్వు రైలుదిగి అటు వెళ్ళడం కనిపించి వెనకే రైలుదిగి వస్తున్నాను నీ కోసం" అంటున్న శ్రీహరి గొంతులో నిశ్చింత ధ్వనించింది. అతను ఆత్రంగా వాసవి చెయ్యి అందుకున్నాడు.

వాసవి తేలిగ్గా నిట్టూర్చింది.

రైలు కూతేసింది కదలబోతున్నట్టుగా.

"ట్రెయిన్ కదులుతోంది పద త్వరగా" వాసవి చేతిని తన చేతిలో అలాగే ఉంచి అలాగే గట్టిగా పట్టుకుని తమ కంపార్ట్‌మెంట్ కేసి, పరుగెత్తసాగేడు శ్రీహరి. అతని వెనకే వాసవి.

రైలు స్పీడుఅందుకోబోతుండగా వాసవితో పాటూ కంపార్ట్‌మెంట్‌లోకి ఒక్క గెంతులో చేరుకుని తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు శ్రీహరి

డోర్ మూసి లాక్‌చేసేడు. రిజర్వ్‌డ్ కంపార్ట్‌మెంటు కావడంతో జనం ఎవ్వరూ లేరు, చీకటిగా ఉందక్కడ.

వాసవి శ్రీహరికేసి చూసి నవ్వింది.

ఆమె దగ్గరగా వచ్చాడతను.

అతని గుండెలమీద తలఆన్చి గట్టిగా చుట్టేసింది వాసవి అతని నడుంని తన చేతులతో.

ఎంత భయపడ్డానో తెలుసా, మీరులేకుండా నేనుండలేను" అంది వాసవి అతని చెవిలో.

"నేనుకూడా" అన్నాడు శ్రీహరి ఆమెని గుండెలకి హత్తుకుంటూ.

"ఇంకెప్పుడూ అలా కొట్టరుగా" జాలిగా అడిగింది వాసవి.

ఆమె మొహంలోకి చూశాడు శ్రీహరి. చేతికేసి ఓసారి చూసుకున్నాడు. అతనికెంతో జాలివేసింది. బాధవేసింది. ఆమె పెదవుల్ని అందుకుని ముద్దుపెట్టుకుంటూ.

"ఇంకెప్పుడూ నిన్ను కొట్టను ఈ ముద్దుమీద ఒట్టు. నువ్వు నా ప్రాణానివి।" అన్నాడు శ్రీహరి.

వాసవి అతని బాహువుల్లో గువ్వలా ఒదిగిపోయింది.

*



పురాణ పురుషులు ?

"పురాణపురుషులు అంటే ఎవర్రా ?" అడిగారు తెలుగు మాస్టారు సూర్యాన్ని.

"పురాణాలు- హరికథలు చెప్పుకుని బతికేవారండి ..." చెప్పాడు సూర్యం.

- విజయ్ కె సింగ్ (రాజమండ్రి)

జువ్వలు — అయ్యేస్పార్

